



ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

నెల్లూరు :స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని కె.ఎన్.ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి నూతన పాఠ్యపుస్తకాలపై ఉపాధ్యాయులకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శిక్షణా తరగతులను నిర్వహించారు. ఆదివారం ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ సబ్జెక్టులలోని అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందేందుకు ఫిజికల్ సైన్స్‌కు చెందిన ఉపాధ్యాయులు 40 మంది,బయోలాజికల్ సైన్స్‌కు చెందిన 40 మంది, సోషల్ సబ్జెక్టు చెందిన 80 మంది మొత్తం 160 మంది ఉపాధ్యా యులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యఅతిథులుగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టరు గేయానంద్, అడిషినల్ ప్రాజెక్టు కోర్డినేటర్ సిహెచ్ ఉషారాణి, డిప్యూటి విద్యాశాఖాధికారి ప్రసన్నలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయప్రకాష్‌లు పాల్గొన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టరు శ్రీనునాయక్,విద్యాచరణ్, రామారావు, శంకరయ్య, రిసోర్స్‌పర్సన్స్ శివ నాగేశ్వరరావు, కుర్ర శ్రీనివాసులు, రాము, మస్తానయ్య, బాబునాయుడు, మారుతి కుమార్, ఎం.వి.చలపతి, ఉదయభాస్కర్, కృష్ణారెడ్డి ఉన్నారు.


మాట్లాడుతున్న వక్తలు


'బీద' వైపే అందరి చూపు..!

తెలుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , సీనియర్ నేత, కష్టకాలంలో పార్టీకి అంతా తానై వ్యవహరించిన బీద రవిచంద్ర యాదవ్ వైపే ఆపార్టీ నేతల చూపు ఉంది. చంద్రబాబునాయుడుకి అంత్యంత్య సన్నిహితుడైన రవిచంద్రకు ఎలాంటి అవకాశం కల్పిస్తారని చూస్తున్నారు. వైసిపి నుంచి , విదేశాల నుంచి వచ్చిన నేతలకు ఎంపి, ఎంఎల్ఎ సీట్లు అవకావం కల్పించారు. పార్టీ అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కష్టపడి పనిచేసిన ముఖ్యమైన నేతల్లో రవిచంద్ర ఒకరు . ప్రసుత్తం ఆయనకు ఎంఎల్‌సి ఇస్తారా ? మరేదైనా అవకాశం కల్పిస్తారా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. జిల్లాతోపాటు, రాయలసీమ జిల్లాలోనూ పార్టీ అభివృద్ధికి పనిచేశారని పార్టీ నేతలంటున్నారు. చంద్రబాబు రవిచంద్రకు ఎలాంటి అవకాశం కల్పిస్తారో చూడాల్సి ఉంది.

- పార్టీ సేవకుడిగా ప్రత్యేక గుర్తింపు
- టిడిపితోనే సుధీర్ఘ అనుబంధం
- వైసిపి నుంచి వచ్చిన వారికి అందలం...
- పార్టీ నేతలకు ఆశీర్వాదం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రాజకీయ వ్యూహాలు అందరికీ అర్ధకావని ఆపార్టీనేతలంటున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిడిపి భారీ మెజార్టీతో విజయం సాధించింది. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన నేతలకు సరైన సముచిత స్థానం దక్కడం లేదని ఆపార్టీ నేతలంటున్నారు. ఎన్నికల సమయంలో గెలుపు గుర్రాలను పార్టీలోకి తీసుకోవడం, గెలిచిన తరువాత మంత్రి పదవులు కేటాయింపులపైనా పార్టీనేతలు కొంత అసంతృప్తి కనిపిస్తోంది. 1983 పార్టీ ఏర్పాటు నుంచి అతికొద్ది మంది మాత్రమే చివరి వరకు పార్టీ కోసం పనిచేశారు. పార్టీలో చేరినప్పటి నుండి ఇంకా పార్టీతోనే ఉన్న నేతల్లో అతి కొద్ది మంది మాత్రమే ఇప్పుడు ఆపార్టీలో ఉన్నారు. అందులో తొలి స్ధానంలో సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్ర నిలుస్తారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన మేనమామ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి టిడిపిని వీడినప్పుడు శీనయ్య సేనకు నాయకత్వం వహించినా తర్వాత తెలుగుదేశం పార్టీలోనే కొనసా గుతు న్నారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీలోనే పనిచేశారు. బీద రవిచంద్ర 1996 నుంచి ఆపార్టీలో కీలకంగా ఉన్నారు. తొలుత ఆదాల ప్రబాకర్‌రెడ్డితో ఉన్నప్పటికీ ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లడంతో తాను టిడిపితోనే ఉంటానని కొన సాగుతున్నారు. తన సోదరుడు బీద మస్తాన్‌రావు అటు, ఇటు వెళ్లినా బీద రవిచంద్ర మాత్రం టిడిపితోనే కొనసాగుతున్నారు. గత ఎన్నికల్లో సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డికి టికెట్ ఇవ్వడానికే అనేక అటంకాలు ఏర్పడ్డాయి. చివరి ఆయనకే ఇవ్వాల్సి వచ్చింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీద రవిచంద్ర, లేదా ఆయన సతీమణికి కావలి టికెట్ ఇస్తారని ఆందరూ భావించారు. చివరికి వైసిపి నుంచి వచ్చిన కావ్య కృష్ణారెడ్డికి అప్పగించారు. కావలి బాధ్యతలు రవిచంద్రకు ఇచ్చి గెలిపించాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేడయంతో అందుకు అనుగుణంగా పనిశారని పార్టీ నేతలంటున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ఏది చెబితే అందుకే ఆయన కట్టుబడి ఉంటారని పార్టీ నేతలంటారు. 2004, 2009, 2019లలో కాంగ్రెస్, వైసిపి విజయం సాధించి నప్పుడు జిల్లాలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న టిడిపికి ఆర్థికంగా, నేతలు, కార్యకర్తలకు అండగా నిలవడంలో ఆయన కృషిచేశారని పార్టీ ముఖ్యనేతలే చెబుతారు. పార్టీ అప్పగించిన పనులు తప్ప, అది .కారిక పదవులు ఏ రోజు ఆశించలేదని , ఆయన అనుచరులంటున్నారు. ఇప్పుడు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రవిచంద్రకు ఎలాంటి అవకాశం కల్పిస్తారా అని నేతలు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు....


బీద రవిచంద్ర,
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

సిఎం నిర్ణయంవైపే అందరి చూపు...!

టిడిపి సీనియర్ నేత, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కీలకంగా వ్యవహరిస్తున్న రవిచంద్ర యాదవ్‌కు సిఎం ఎలాంటి అవకాశం కల్పిస్తారా అని అందరూ ఎదురుచూస్తున్నారు. రాజకీయాలు ఎప్పుడు ఎలా మారుతాయో ఎవరూ ఊహించలేరు. 2019లో వైసిపి గెలిచిన తర్వాత ఆపార్టీలో ఉండి, చివరిలో విభేదించి ఎంపి వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి, ఆత్మకూరు ఎంఎల్ఎ ఆనం రామ నారాయణరెడ్డి, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గూడూరు ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్, కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, టిడిపిలో చేరారు. అనేక మంది చేరినప్పటికీ వీరికి ఎంఎల్ఎ సీటు ఇచ్చి చంద్రబా బునాయుడు ఎంఎల్ఎలుగా అవకాశం కల్పించారు. అమెరికా నుంచి వచ్చిన కాకర్ల సురేష్‌కు అవకాశాలు దక్కాయి. పార్టీలో కీలకమైన రవిచంద్రకు రాయ లసీమ, నెల్లూరులోని కొన్ని నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించారు. పార్టీ అభ్యర్ధుల విజయం తోపాటు, నారా లోకేష్ పాదయాత్ర, ఇతర అన్ని అంశాల్లో రవిచంద్ర కీలకమైన బాధ్యత వహించారు. 2015- 2021 వరకు రవిచంద్రకు ఎంఎల్‌సి అవకాశం కల్పించారు. ఇప్పుడు ఆయనకు ఎంఎల్‌సి ఇస్తారా లేదా మరేదైనా కీలకమైన ఛైర్మన్ పదవి ఇస్తారా చూడాల్సి ఉంది. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి వస్తుందనే ప్రచారం సాగింది. అది జరగకపో వడంతో ఆయన అనుచరులు, పార్టీ నేతలు రవిచంద్రకు చంద్రబాబు ఎలాంటి అవకాశం కల్పిస్తారా అని ఎదురు చూస్తున్నారు. ఏం జరుగుతుందో చూడాలి..

'నీట్' అక్రమాలపై ప్రధాని బాధ్యత వహించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

'నీట్ పరీక్షలలో జరిగిన అక్రమాలకు ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని ఉపాధ్యాయ సంఘం (పిఆర్‌టియు) అధ్యక్ష , కార్యదర్శులు డి.వెంకటరాజు, నాటకం తిరుమలయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశావ్యాప్తంగా జరగాల్సిన వైద్య విద్యకు సంబంధించి మాస్టర్ డిగ్రీ (పిజి) ప్రవేశపరీక్షను శనివారం అర్ధరాత్రి వాయిదా వేశారన్నారు. ఈ పరీక్ష వాయిదా వేయడం ఇది రెండోవ సారన్నారు. వాస్తవానికి మార్చి 3వ తేదిన జరగాల్సిన పరీక్షను జూన్ 23 కు ప్రభుత్వం వాయిదా వేసిందన్నారు. తిరిగి మళ్లీ అర్ధరాత్రి 11 గం లకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి లక్షలాది మంది వైద్యవిద్యార్ధుల జీవితాలతో ఈ ప్రభుత్వం ఆటలాడుతుందని విమర్శించారు.



పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

"ఆకలికి అందరూ బంధువులే" అనే నినాదంతో కుల,మతాలకతీతంగా నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాల్లో ఆదివారం ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఈ రోజు ఒక దాత సహాయంతో పేదల కోసం కందుకూరులో ఊరిబయట వద్దులను, పిల్లలను గుర్తించి వారికి ఆహార పొట్లాలు అందజేశారు. ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా పేదలకు సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంన్నారు. ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ ఉన్నారు. ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ , షంషుద్దీన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ పరామర్శ

ప్రజాశక్తి -నెల్లూరు : తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ పరిధి లోని చెన్నూరు ప్రాంతానికి చెందిన ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌కి చెందిన పది మంది విద్యార్థులు డయేరియా భారినపడ్డారు. వైద్య చికిత్సల నిమిత్తం నలుగురు విద్యార్థులను గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మరో ఆరుగురిని నగరంలోని జయభారత్ వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలుసు కున్న కలెక్టర్ హుటా హుటిన జయభారత్ వైద్యశాలకు చేరుకున్నారు. ఆదివారం జయ భారత్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని కలెక్టర్ హరి నారాయణన్ స్వయంగా పరిశీలించి వైద్యాధి కారులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులం దరూ ఆరోగ్యంగా ఉన్నారని, అన్ని పరీక్షల రిపోర్టులు బాగున్నాయని కలెక్టర్ కు వైద్యాధి.కారులు వివరించారు. రెండు రోజుల నుంచి ఆసుపత్రిలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మందా రాణి పర్యవేక్షిస్తున్నారు. చిన్నారులందరూ పూర్తిగా కోలుకునే వరకు వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మందా రాణి, గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బేబీ రాణి, వైద్యులు డాక్టర్ సి వి సుబ్రహ్మణ్యం, డాక్టర్ వెన్నెల, డిప్యూటీ మేనేజర్ మనోహర్ ఉన్నారు.


పరామర్శిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-నెల్లూరు

వంద ఏళ్ల చరిత్ర కలిగిన వి.ఆర్. కళాశాలలో 1978-81 విద్యా సంవత్సరంలో బిఎస్‌సి చదివిని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన అట్టహాసరంగా జరిగింది. ఆదివారం నగరంలోని మినర్వా గ్రాండ్ హోటల్లో ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. విద్యాభ్యాసం పూర్తి చేసుకోని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పోంది, వైవాహిక జీవితంలో ఒక ఉన్నత స్థానాన్ని దక్కించుకోని దేశంలో ఎక్కడెక్కడో స్థిరపడి పూర్వ విద్యార్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. బిఎస్‌పి పూర్తి చేసుకోని కళాశాల విడిచిపోయి ఎన్నో ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకున్న విద్యార్థులు ఎంతో ఆత్మీయంగా పలకరిం చుకుంటూ, ఆలింగనం చేసుకుంటూ గడిపారు. తమకు విద్యాబోధన చేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన అద్యాపకులను సన్మానించ ుకొన్నారు.ఉపన్యాసాలు, క్విజ్ నిర్వహించారు. సాయంత్రం వి.ఆర్ కళాశాల క్రీడా మైదానంలో 'చిన్నప్పటి ఆటలు' అన్న సాంస్కృతిక కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు పలువురు మాట్లాడుతూ నగరంలో 1975 మే 3వ తేదీన అలనాటి మొట్టమొదటి బిఎ పట్టభద్రుడు అయిన శ్రీ సుంకం నారాయణ శెట్టి ఆధ్వర్యంలో బారకా సెంటర్లో ఒక ఇంటిలో నెలకు ఒక రూపాయి అద్దకు చెల్లించి 150 మంది విద్యార్థులతో కళాశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన విఆర్ కాలేజీని,150 సంవత్సరాల చరిత్ర ఉన్న విఆర్ కాలేజీ హై స్కూల్ కు తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అరవిందో ఫార్మసీ డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు ,ప్రముఖ డాక్టర్ దయాకర్ పాల్గొన్నారు.




సాయం అందజేస్తున్న సాంబయ్య

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - లింగసముద్రం

పెద్దపవని ఎస్‌టి కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొమరగిరి సుబ్బయ్య భార్య ఈశ్వరమ్మ (57) గుండెపోటుతో మరణించింది. ఆదివారం ఉదయం సుబ్బయ్య కుటుంబాన్ని గ్రామ టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య, టిడిపి నాయకులు పరామర్శించి సంతాపం తెలిపారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు.

పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వైసిపి ప్రభుత్వం దారి మళ్లించిన పంచాయతీ నిధులను విడుదల చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు టిడిపి నాయకులు, తోటపల్లి గూడూరు మండలం ఇస్కపాలెం సర్పంచ్ ఇంగిలేల వెం కట చైతన్య కుమార్ విజ్ఞ ప్తి చేశారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంచాయతీలకు సంబంధించిన రూ. 8,629 కోట్లు, ఉపాధి హామీ పథకానికి చెందిన వేల కోట్ల రూపాయల నిధులను దారి మళ్లించి పంచాయతీల అభివృద్ధికి తూట్లు పొడిచారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం దారి మళ్లించిన వేల కోట్ల రూపాయల నిధులను తక్ష ణమే పంచాయతీలకు విడుదల చేయాలని ఆ యన కోరారు. గత ప్రభుత్వం నాలుగేళ్ల నుంచి రాష్ట్రంలోని 12,918 గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 14 ,15 ఆర్థిక సంఘాల ద్వారా, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ పంచా యతీలకు వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదే శ్ పంచాయతీరాజ్ చాంబర్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘాల ఆధ్వర్యంలో గత మూడేళ్లపాటు గ్రామస్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు వివిధ రూపాల్లో భారీ ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చేసినట్లు వెంకట చైతన్య కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పంచాయితి రాజ్ శా ఖ మంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకున్న పవన్ కళ్యా ణ్ కు ఆంధ్ర ప్రదేశ్ పంచాయ తీరాజ్ ఛాంబర్, ఆంధ్ర ప్రదే శ్ సర్పంచుల సంఘాలు శుభాకాంక్షలు తెలియజేస్తు న్నట్లు వెంకట చైతన్య కుమార్ తెలిపారు.


వెంకట చైతన్య కుమార్,
సర్పంచ్, ఇస్కపాలెం

'ఇంటూరి'కి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గం ఎంఎల్ఎగా ఇంటూరి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పట్టణంలోని 23వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, యువత నాగేశ్వరావుని ఆది వారం కలిశారు. ఈ సందర్భంగా ఆయ నకు శుభా కాంక్షలు తెలిపారు.


ఇంటూరిని సన్మానిస్తున్న దృశ్యం

కక్షపూరిత రాజకీయాలకు దూరం

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజ కవర్గంలో ఇక కక్షపూరిత రాజకీయాలు ఉండవని, స్నేహపూరిత రాజకీయాలతో ముందుకు పోతామని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం కందు కూరు శ్రీ స్కందపురి జనార్ధన స్వామి దేవాలయంలోని శ్రీ రామగిరి భ్రమరాంబ, సుబ్బారావు కళ్యాణ మండపంలో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సౌజన్య దంపతులకు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వర రావు దంపతులనును మంగళ వాయిద్యాలతో పోస్ట్ ఆఫీస్ కూడలి నుంచి జనార్ధన స్వామి వారి దేవస్థానం వరకు ఊరేగింపుగా పూల వర్షం కురిపిస్తూ, బ్రాహ్మణలు తీసుకొచ్చారు. అనతరం శ్రీ స్కంద పురి జనార్ధన స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. బ్రాహ్మణ సోదరులు తనపై ప్రేమను చూపించారన్నారు. వారు చేసిన ఈ ఘన సత్కారాన్ని తన జీవితంలో మరిచిపోలేనన్నారు. నామినేటెడ్ పదవుల్లో బ్రాహ్మణులకు, వైశ్యులకు తప్పక భాగస్వామ్యం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలు పరిష్కరిం చడమే తన ప్రథమ ప్రాధమ్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఆరు నెలల్లో కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపడం జరుగుతుందన్నారు. కందుకూరు మున్సిపాలిటీకి ఎలక్షన్లు కూడా త్వరలోనే జరుగుతాయన్నారు. బ్రాహ్మణ అర్చకులకు రూ5000 నుండి రూ10000 వరకు భృతిని కల్పించడానికి కృషి చేస్తామన్నారు. త్వరలో జరగనున్న వివిధ శాఖల ఉద్యోగుల బదిలీలు కూడా అత్యంత పారదర్శకంగా జరుగుతా యన్నారు.ఈ కార్యక్రమానికి విశ్రాంత పంచాయితీ రాజ్ డి ఈ మంచిరాజు మురళీమోహన్ అధ్యక్షత వహించగా, సన్మాన కార్యక్రమంలో టిడిపి కందుకూరు పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ వి నాగరాజారావు , ఐ. మాధవరావు ,డాక్టర్ పూర్ణచంద్రరావు, గాయత్రి విద్యాసంస్థల అధినేత సిహెచ్ రామకష్ణారావు ,. చలంచర్ల సుబ్బారావు, చలంచర్ల రమణమూర్తి, బిజెపి నాయకులు మన్నేపల్లి వరప్రసాదరావు, రాధాకష్ణమూర్తి ,మంచిరాజు అపర్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుడ్లూరు :

భవన నిర్మాణ కార్మిక సంఘం సమస్యలపై కందుకూరు ఎసిఎల్ ఆఫీస్ వద్దకు రాయబారానికి వెళ్లాలని ఆదివారం గుడ్లూరులో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశానికి సంఘం మండల అధ్యక్షుడు కందుల బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు కొట్టే వెంకయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు.భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఉన్నప్పటికీ అది ఏ మాత్రం కార్మికులకు ఉపయోగపడటం లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బోర్డు దగ్గర రూ2000 కోట్లు ఉన్నప్పటికీ అవి పక్క మార్గం పట్టినందున కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంలో, పెండింగ్ కేసులు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారన్నారు. మండలంలోని కార్మికులకు, నూతనంగా దరఖాస్తు చేసిన వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని పెండింగ్ కేసులు వెంటనే పరిష్కారం చేయాలన్నారు. రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, పెన్షన్లు పంపిణీ చేయాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని సమావేశం తీర్మానిం చిచారు. ఈ సమస్యలపై చర్చించ డానికి ఈనెల 24వ తేదీన మధ్యా హ్నం 3 గంటలకు కందుకూరు లేబర్ ఆఫీస్ వద్దకు రాయబారం వెళ్లాలని సమావేశం తీర్మానించింది. మండలం లోని కార్మికులందరూ కందుకూరు రావలసిందిగా పిలుపునిచ్చారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు కొట్టే వెంకయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కందుల బ్రహ్మయ్య, కమిటీ నాయకులు, నందిపాటి వెంకయ్య, గుండె మడుగుల శ్రీను, పొట్లూరి నాగేశ్వరరావు, కొండా బత్తిని చిన్న మాల్యాద్రి, కే మాధవ, పల్లపు మాల్యాద్రి, కే బ్రహ్మయ్య, మొగిలి శెట్టి రాజా, గద్దె జాషువా, మద్దులూరి నాగరాజు కందుల సుబ్బయ్య, మహేష్ ఉన్నారు.


సమావేశంలో భవన నిర్మాణ కార్మికులు

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని నగర కమిషనర్ వికాస్ మర్మత్ ఆకాంక్షించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాలులో ఉదయం 10.00 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమిషనర్‌ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తెలుసుకున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

వివాహితకు ఆకతాయి వేధింపులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వివాహితపై ఓ ఆకతాయి వేధింపులకు పాల్పడుతుండ డంతో కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదన చెందుతు న్నారు. బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేర కు ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా వున్నా యి. మండలంలోని పొట్లపూడి దళిత వాడకు చెందిన పాలేపు విజయ్ అనే ఆకతాయి అదే ప్రాంతానికి చెందిన ఓ వివాహితపై ప్రతి నిత్యం వేధింపు లకు పాల్పడుతున్నాడు. అసభ్య పద జాలాలతో, ద్వందార్థాలతో మానసిక క్షోభకు గురి చే స్తున్నాడు. ఇతని వేధింపులను తట్టుకోలేని బాధితురా లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత ఈ ఆకతాయి మరింతగా రెచ్చి పోతూ వివాహితపై వేధింపులు అధికం చేయడంతో కు టుంబ సభ్యులు తీవ్ర మానసిక క్షోభకు గురౌతున్నారు. ఈ నేపథ్యంలో పోలిసులు ఆకతాయిపై కఠిన చర్య లు తీసుకొని, తమకు రక్షణ కల్పించాలని బాధితురాలి కు టుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

'ఆదాల'పై టిడిపి నేతల తీవ్ర విమర్శలు

ప్రజాశక్తి-నెల్లూరు :మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నయవంచన మనస్థత్వం అని, నమ్మినవారిని నట్టేట ముంచే వ్యక్తి అని టిడిపి నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం నగరంలోని రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో టిడిపినెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ ,ఆ పార్టీ నాయకులు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు అధికశాతం నివశించే జెండా వీధి ప్రాంతానికి పోలీసులు వచ్చినట్లు జిల్లా చరిత్రలోనే లేదన్నారు. అటువంటి ప్రాంతానికి అర్ధరాత్రి సమయంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి పోలీసులను పంపించి ముస్లిం మహిళలను సైతం భయభ్రాంతులకు గురిచేశారన్నారు. దేవరపాళెంలో 8 ఎకరాల భూమిలో పేద మధ్యతరగతి ప్రజలు కొనుక్కున్న ఇళ్ల ప్లాట్లను ఆదాల అనుచరులు అడ్డగించి కబ్జా చేసి కంచవేశారన్నారు. తమకు అన్యాయం జరిగిందని ఆ ప్రాంతంలో ప్లాట్లు కొన్న కొంత మంది ప్రజలు మీదగ్గరకు నేరుగా వచ్చి తమ గోడును వినిపిస్తే బాధితుల మనస్సు గాయపడే విధంగా మాట్లాడి , అవహేళన చేసి అనుచరుల చేత ఆ స్థలాన్ని లాక్కున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం అయిన 24 గంటలు పూర్తి కాకముందే హైదరాబాద్ నిజం కాదా అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలను గాలికి వదిలేసి వెళ్ళిన వ్యక్తి ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.



వెంగమాంబ పేరంటాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీవెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు ఆదివారం మంగళవాయిద్యాలు, బాణసంచా పేలుస్తూ అంకురార్పణతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం మండలం, నర్రవాడ గ్రామంలో మొదటిరోజు పసుపు కుంకుమ దంచే కార్యక్రమంతో పాటు వెంగమాంబ వంశస్థులైన పచ్చవ కుటుంబ సభ్యులు అమ్మవారికి పసుపు, కుంకుమ తీసుకువచ్చి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా అంకురార్పణ కార్యక్రమంలో పచ్చవ కరుణాకర్ బాబు దంపతులు, వేమూరి మునెయ్య దంపతులు, పచ్చవ వెంకయ్య దంపతులు అంకురార్పణ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. వేదపండితులు అమ్మవారిని పుష్పాలంకరణతో వైభవంగా అలంకరించారు. మొదటి రోజు కావడంతో దూరప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేక వాహనాలను అలంకరించుకొని ఉత్సవాలకు హాజరయ్యారు. అనేకమంది మహిళలు నియమనిష్టలతో పొంగళ్లు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులకు పంచిపెట్టారు. సంతానం లేని మహిళలు అమ్మవారి దగ్గర వరపడ్డారు. వెంగమాంబ దేవర ఇంట్లో ఉదయం జరిగిన పూజా కార్యక్రమాలకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శ్రీవెంగమాంబ జన్మించిన గ్రామమైన వడ్డిపాళెం పచ్చవ దేవర ఇంట్లో ఆదివారం పసుపు దంచే కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించారు. దూరప్రాంతాల నుంచి మహిళలు వచ్చి పసుపు దంచే కార్యక్రమంలో పాల్గొన్నారు. పసుపు దంచే కార్యక్రమానికి ప్రత్యేకత ఉంది. పసుపు దంచే కార్యక్రమంలో పాల్గొంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం. సంతానం లేని మహిళలు కూడా పసుపు దంచేందుకు పోటీ పడ్డారు. పచ్చవ దేవర ఇంటిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు, స్నానపు ఘట్టాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. మొక్కుబడి ఉన్న భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారి సన్నిధిలో తలనీలాలు సమర్పించుకొన్నారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశారు. రెండోరోజు సోమవారం శ్రీవెంగమాంబ దంపతుల విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహిస్తారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు, ఇ.ఒ. ఉష్శశ్రీ ఏర్పాట్లు చేశారు. అమ్మవారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక వాహనంపై గ్రామోత్సవం నిర్వహించనున్నారు.



దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పాతాళ్లపల్లి గ్రామంలో ఆదివారం ఆగ్నేష్ మల్టీ పర్పస్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ ఆఫ్ ఆగ్నేష్ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో తల్లి తండ్రి లేని 20మంది నిరుపేద విద్యార్థులకు, మరో 20 మంది వృద్ధులకు దుప్పట్లు, చీరలను అధ్యక్షులు, జిల్లా హ్యూమన్ రైట్స్ అండ్ ఆఫెన్స్ కంట్రోల్ కమిటీ అధ్యక్షులు కానగల వెంకట రమణయ్య పంపిణీ చేశారు. అలెగ్జాండ్రా ఫెర్బర్స్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత పది సంవత్సరాలుగా అనంతసాగరం, కలువాయి మండలాలలో అనాథలైన నిరుపేద విద్యార్థులకు ఆర్థికసాయం చేస్తూ వారి చదువులకు సహాయం చేస్తున్నామన్నారు. తమ సంస్థలో వారినందరిని చేర్చి పైచదువులకు వెళుతున్న విద్యార్థును అభినందించి వారికి చదువులపై అవగాహన కల్పించామన్నారు. కష్టపడి బాగా చదువుకోవాలని బాగా చదువుతున్న విద్యార్థులకు మా సంస్థ అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో పాతాళ్లపల్లి గ్రామ టిడిపి సీనియర్ నాయకులు చల్లా వెంకటరమణారెడ్డి, సంస్థ కోశాధికారి కానగల పెంచలమ్మ, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు నిత్యావసరాలు అందజేస్తున్న డాక్టర్ కొల్లి గంగాధరరెడ్డి

వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

డి.ఆర్. విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నవవికాస్ సెంటర్లోని డి.ఆర్. విశ్వోదయ సమితి కార్యాలయంలో 60మంది వృద్ధులకు రూ.60వేలు విలువ చేసే నెలసరి బియ్యం, నిత్యావసర వస్తువులు, ఒక్కొక్కరికి రూ.60 నగదుతో సహా అందజేశారు. సేవాసమితి చైర్మన్ దొడ్ల ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణంలో ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు కొల్లి గంగాధరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డి.ఆర్. సేవా నిరతిని, నిరుపేద వృద్ధులకు డి.ఆర్. సేవాసమితి చేస్తున్న సేవలను గురించి వివరించారు. సమితి సభ్యులు నల్లూరు రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ విశ్వోదయ సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ డి.ఆర్. కుమారులు విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, విట్స్ కళాశాల చైర్మన్ దొడ్ల విధ్యాధర్ కుమార్ రెడ్డిలు తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తూ, సేవలను కొనసాగిస్తున్నందుకు వారిని అభినందించారు. కార్యక్రమంలో డిఆర్ విశ్వోదయ సేవాసమితి సభ్యులు సతీష్ సింగ్, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-సంగం

మండలంలోని అన్నారెడ్డిపాలెంలోని ఆత్మారామ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం వైభవంగా జరిగింది. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పరిమళ పుష్పాలతో అలంకరించి రథంపై కొలువు దీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధులలో రథోత్సవం వైభవంగా సాగింది. భక్తులు రథం ముందు టెంకాయలు, గుమ్మడికాయలు కొట్టి నమస్కరించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు. పులగం మల్లారెడ్డి కుటుంబసభ్యులు రథోత్సవానికి ఉభయకర్తలుగా వ్యవహరించారు.

వ్యాక్సిన్ తప్పనిసరి

ప్రజాశక్తి విడవలూరు

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ టిబి వ్యాక్సిన్ వేయించుకోవాలని పి హెచ్ సి వైద్యులు తెలిపారు. విడవలూరు మండల పరిధిలోని హెల్త్ సెంటర్లలో బి సి జి వ్యాక్సిన్ వేస్తారని వైద్యులు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ టీకాను వేస్తున్నట్లు తెలిపారు. ధూమపానం పొగాకు అలవాటు ఉన్నవారు ఈ టీకాను కచ్చితంగా వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల్లో గోల్‌మాల్..

- ఫీల్డ్ అసిస్టెంట్ల చేతివాటం
- అధికారుల అండదండలతోనా..

లేక నిర్లక్ష్య ధోరణితో నా..

ప్రజాశక్తి కోవూరు

మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనుల్లో దొంగ మస్టర్‌లు వేసుకొని ప్రజలను, అధికారులను మోసం చేస్తున్నారనే వాదనలు వినవస్తున్నాయి. ఆన్‌లైన్ మస్టర్‌లో కొందరిని, ఆఫ్‌లైన్ మస్టర్‌లో తమకు నచ్చిన వారిని పని చేయకున్నా కొందరిని యాడ్ చేసి అప్లోడ్ చేస్తున్నట్లు గ్రామస్తుల నుండి వ్యతిరేకం వ్యక్తం అవుతున్నా.. పట్టించుకోని మండల అధికారులు అయితే ఇదంతా మండల అధికారుల కనుసన్నల్లో జరుగుతుందని విమర్శలు కూడా ఉన్నాయి. ఇందులో నిజానిజాలు సంబంధిత ఉన్నతాధికారులు తేల్చాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. కోవూరు, పాటూరు, పోతిరెడ్డిపాలెం, గంగవరం, ఇనమడుగు, పడుగుపాడు, చెర్లో పాలెం, లేకుండుపాడు, వేగూరు, మోడే గుంట పంచాయతీల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ వలంటీర్‌లకు కూడా నెలంతా హాజరు వేసి వారికి ఉపాధి హామీ పనుల వేతనం ఇప్పించిన ఘనత. వలంటీర్‌లకు వారానికి మూడు రోజులు మాత్రమే మస్టర్ వేయాలన్న నియమాన్ని కూడా పక్కన పెట్టిన వైనం, అదే పనిగా వారికి జూన్‌లో వలంటీర్ పనికి స్టైఫండ్ ఇచ్చిన అధికార ఘనం.



ఛీ కొడుతున్న నిరుపేద కూలి

ఇప్పటికే పలు గ్రామాలలో లోమట్టి మాఫియాపై విమర్శలు వెలువెత్తుతున్న పట్టించుకోని అధికారులు. ఉపాధీ పనులను సైతం జేసీబీ లతో చేసి పనులు చేయకున్నా చేసినట్టు మస్టర్‌లు వేసి ప్రజాప్రభుత్వ ధనానికి గండికొడుతున్న నిమ్మకు నీరేతినట్టు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం.

ప్రజాధనం, ప్రకృతి వనరులకు గండిపడినా మాకెందుకీ వ్యవహారం మాది మాకు అందిందని అధికారులు చేతు లెత్తుతారో లేక ప్రజల మన్ననలు పొందే ప్రభుత్వ అధికారులుగా ఉంటారో వారే తేల్చుకోవాలని మండల ప్రజలు అనుకొంటున్నారు. పనుల్లో ముఖ్యంగా ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పనులకు రాకపోయినా వాళ్ల పేర్లు నమోదు చేసి మాస్టర్ వేసి డబ్బులను డ్రా చేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో తప్పుదాలు జరుగుతున్న కనీసం అటువైపు చూసి పట్టించుకున్న పాపాన పోలేదు. కోవూరు మండలంలో పలు గ్రామాల్లో భారీ స్థాయిలో ఎన్ఆర్‌జిఎస్ నిధులు ఉపయోగించి కాలువలకు పూడిక తీశామని కాలువలకు మరమ్మతులు చేపట్టామని అంటున్నారు. లక్షల్లో అవినీతి జరిగిన ఆడిటింగ్ కమిటీ నిగ్గు తేల్చి రికవరీ చేసిన పాపాన పోలేదు. ఉపాధి హామీ పథకం అవినీతిపరులకు నగదు హామీ పథకంగా మారింది పనులు చేయకుండానే బిల్లులు మంజూరు చేస్తూ ఉండటంతో అవినీతి పరులపాలవుతుంది. పనులు పరిరక్షించాల్సిన అధికారులు లంచాలు తీసుకుని ఏమి పట్టినట్లుగా వివరిస్తున్నారు. దాంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా మారింది. చెట్లు నాటకుండానే చెట్లు నాటి నీళ్ల పోసినట్లు బిల్లులు చేసుకున్నారు. ఎన్ఆర్‌జిఎస్ నిధులతో కాలువలు పుడుకు తీయకుండానే తీసినట్లు బిల్లులు చేసుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు దానిపై ఎంక్వయిరీ చేసి ఎన్ఆర్‌జిఎస్ నిధులు గోల్‌మాల్ కాకుండా చూడవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని కూలీలు అంటున్నారు.

సుబ్బారావు, ఎపిఒ



నేను ప్రతిసారి ఫీల్డ్ కెళ్ళి కూలి పని చేసే వారికి ఫస్ట్ ఎయిడ్ కిట్టు, వాటర్ క్యాన్లు ఉన్నవా.. లేవా అని. కూలీలు అడిగి తెలుసుకుంటున్నాను. దొంగ మస్టర్లు ఎక్కడా వేయట్లేదు. మాకు తెలియకుండా అటువంటి జరుగుంటే ఫీల్డ్ అసిస్టెంట్లపై శాఖపరమైన తగు చర్యలు తీసుకుంటాము.

టిడిపి మండల కార్యదర్శి, పోతిరెడ్డిపాలెం ఎంపిటిసి యాదలపూడి నాగరాజు

ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలి గత ప్రభుత్వాలు చేసినట్టు దొంగమాస్టర్లు దొంగ బిల్లులు ఎన్ ఆర్ జి ఎస్ నిధులు గోల్‌మాల్ అయి ఉన్నాయి. ఆయన్ను సరిదిద్దుతాం. ఫీల్డ్ అసిస్టెంట్లు కానీ ఎవరైనా సరే అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.



జొన్నలగడ్డ వెంకమరాజు
వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు



ఉపాధి హామీ పథకం కింద జరిగే పనులు రైతులు నారువేత, కలుపు తీయడం, ఈ పనులు లేనప్పుడు రైతులకు ఇటువంటి పనులు కల్పిస్తారు. ఇప్పుడు వంద రోజులు ఉన్న పనిని 200 రోజు జరిపించాలి. రూ.300 ఉన్న కూలిని రూ.600లకు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం తరఫున మేము డిమాండ్ చేస్తున్నాం.

మంగళ పుల్లయ్య
వ్యకాసం జిల్లా కార్యదర్శి



ఉపాధి హామీ పనులు వంద రోజులు నుంచి 200రోజులు పెంపొందించాలి. అలాగే పనిచేసే దగ్గర వారికి ఇటువంటి ఇబ్బందులు పడకుండా పని దగ్గరకు వెళ్లడానికి ఆటో సౌకర్యం కల్పించాలి. అలాగే తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్టు, వారికి ఏమైనా కొద్దిగా ఇబ్బంది కలిగితే కొద్దిసేపు సేద తీరడానికి గోనె పట్టలు ఏర్పాటు చేయాలి.



హోంమంత్రిని కలిసిన ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఆమె తిరుమల నుండి విజయవాడ వెళుతూ విశ్రాంతి కోసం కావలిలోని పోలీస్ అతిథి గృహానికి విచ్చేశారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ ఆమెను కలిసి, శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో కావలిలో విచ్చలవిడిగా జరిగిన గంజాయి అమ్మకాలు గురించి, ప్రస్తుత పరిస్థితుల గురించి ఆమెకు వివరించారు. నియోజకవర్గ పరిస్థితులను ఆమెకు వివరించారు. మంత్రిగా తన సంపూర్ణ సహకారం కావలి నియోజకవర్గానికి అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-సంగం

మండలంలోని అన్నారెడ్డిపాలెం గ్రామంలో బింధుమీనన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బింధుమీనన్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంకి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు మూర్ఛ వ్యాధి, పక్షవాతంపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. గ్రామానికి చెందిన పలువురు డాక్టర్ బింధుమీనన్‌ను సత్కరించారు.



మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కార్యకర్తలు అధైర్యపడొద్దు.. : మేకపాటి

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజకవర్గంలోని ప్రతి నాయకులు కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఏ విషయంలోనైనా వెన్నుంటానని నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి వారి నివాసంలో నియోజకవర్గం స్థాయి పార్టీ కార్యకర్తలు నాయకులు సమావేశాన్ని ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని 8 మండలాల కన్వీనర్‌లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు సర్పంచ్‌లు ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమేనని గతంలో ఎన్నడూ లేనివిధంగా టిడిపి అధికారంలోకి రాగానే అనేకచోట్ల దాడులు, శిలాఫలకాలు ధ్వంసం వైసిపి సానుభూతి పరుల ఆస్తులకు నష్టం కలిగించడం దారుణమన్నారు. సాక్షాత్తు తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైసిపి కార్యాలయాన్ని అక్రమంగా కూల్చివేయడం వారి దాష్టీకానికి నిదర్శనమని తగిన మూల్యం వారు అనుభవించక తప్పదన్నారు. నియోజకవర్గంలో ఎ నాయకులు కార్యకర్త అధైర్య పడనవసరం లేదని ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసానిచ్చారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే ఆదుకుంటానని నాయకులంతా సమిష్టిగా ఉండి టిడిపి చర్యలని తిప్పికొడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరూ సంయమనం పాటించాలని కోరారు. ఏ మండలంలో ఏ గ్రామంలో సమస్య వచ్చినా నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు ఏకమై ఆ గ్రామానికి వెళ్లి భాధితులకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. త్వరలోనే జగనన్న సూచనల మేరకు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదామని పిలుపునిచ్చారు.

కావ్య క్రిష్ణారెడ్డిని కలిసిన నూర్ కాబాషా సంఘం సభ్యులు

ప్రజాశక్తి-కావలి



కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని కావలి పట్టణ నూర్‌భాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమానికి మీడియా ప్రతినిధి, షేక్. షానవాజ్, గౌరవ సభ్యులు షేక్ గౌస్, ఆర్గనైజ్ సెక్రటరీ చాంద్‌బాషా, జనరల్ సెక్రటరీ బాషా, ఉదోగస్థుల ప్రెసిడెంట్ షేక్.బాదుల్లా, యువజన ప్రెసిడెంట్ రఫీ, సెక్రటరీ మస్తాన్, మహిళా సెక్రటరీ నసెమ్మ, మహిళా ఉపాధ్యక్షురాలు మున్ని, రసూల్, కరీముల్లా, జీలాని బాషా, సిద్ధయ్య, మహబూబ్ భాషా, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

వ్యవస్థ మార్పు కోసమే సిఐటియు

- సిఐటియు ముగింపు శిక్షణా తరగతులలో వక్తలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వ్యవస్థ మార్పు కోసమే సిఐటియు పని చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని (చలో రమణారెడ్డి భవన్) సిపిఎం కార్యాలయంలో రెండు రోజులపాటు ఏర్పాటు చేసిన సిఐటియు శిక్షణ తరగతులు రెండవ రోజుతో ముగిశాయి. ఈ శిక్షణ తరగతులకు 11మండలాల నుండి సిఐటియు మండల నాయకులు అనుబంధ సంఘాల ఉద్యోగ సంఘాలు తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సిఐటియు యూనియన్ కార్మికుల పక్షాన నిరంతరం పనిచేస్తుంది. అందుకు అనుగుణంగా కార్మికులంతా ఏకమై వారి హక్కుల కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికుల కోసం వారి హక్కుల కోసం ఎక్కడా రాజీలేని పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. వ్యవస్థ మార్పు చెందాలంటే సమ్మె ద్వారా ముందుకు వెళ్లాలని 1989లో నూతన ఆర్థిక విధానాలు ప్రారంభమయ్యాయి. గౌరవ వేతనం మాకొద్దు.. కనీస వేతనం కావాలి..



మాట్లాడుతున్న కందారపు మురళి

నూతన ఆర్థిక విధానాల వల్లే ఈ కనీస వేతనం అనే నినాదం పుట్టిందన్నారు. సిఐటియు జీతాల కోసం పనిచేసే యూనియన్ కాదని, వేరే ఇతర ఆదాయాల కోసం పనిచేయడం లేదని, యూనియన్ ఉద్దేశం ఈ దోపిడీ పోవాలని కోరుకునే యూనియన్ సిఐటియు అని తెలియజేశారు. ఆ దోపిడీ పోవడానికి వర్గ పోరాటంతోనే సాధ్యపడుతుందన్నారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్ మాట్లాడుతూ సిఐటియులో ఉండే అంగన్‌వాడీ, ఆశా, ఎలక్ట్రిసిటీ, ఎల్ఐసి, ఆర్‌టిసి పలురకాల ఉద్యోగుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం సిఐటియు యూనియన్ చేస్తుందన్నారు. నిరంతరం వారి సమస్యల కోసం ఎలాంటి లాభాపేక్ష లేకుండా పోరాటాలు చేసి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్, మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, సిఐటియు అనంత సాగరం కార్యదర్శి అన్వర్, కౌలు రైతుసంఘం జిల్లా నాయకులు గంటా లక్ష్మీపతి, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిపిఎం నాయకులు ఆళ్ల హజరత్తయ్య, డివైఎఫ్ఐ నాయకులు నందా శీను, ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, ఆశా అంగన్‌వాడీ, ఎలక్ట్రిసిటీ, ఎల్ఐసి, ఆర్‌టిసి, వైద్య ఆరోగ్య శాఖలకు సంబంధించిన తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

'ఎస్‌బిఐ' రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి

కావలి ఎస్‌బిఐ ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించడంతో పాటు, సేవా కార్యక్రమాలలో ముందుంటారని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ ఎన్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం దివంగత ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ నాయకులు తారకానాథ్ వర్ధంతి సందర్భంగా ఆర్‌డిఒ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎస్‌బిఐ ట్రంక్ రోడ్డు బ్రాంచ్‌లో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సిబ్బందితో పాటు వినియోగదారులు 104మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్తదాతలను అభినందించారు. ఈ శిబిరాన్ని ట్రంక్ రోడ్డు బ్రాంచ్ మేనేజర్ గొర్ల శివకుమార్ ప్రారంభించగా, స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ వివి ప్రసాద్, రీజియన్ కార్యదర్శి సనత్ కుమార్, మెయిన్ బ్రాంచ్ కార్యదర్శి కె.శ్రీనివాసులు రెడ్డి, ట్రంక్ రోడ్డు బ్రాంచ్ కార్యదర్శి కె.భువనేశ్వరి, టౌన్ బ్రాంచ్ కార్యదర్శి జ్యోస్న, టౌన్ బ్రాంచ్ మేనేజర్ నరేంద్ర, ఇతర బ్యాంక్ అధికారులు మహేష్, శేఖర్‌బాబు, స్టాఫ్ యూనియన్ సభ్యులు సుమన, కళ్యాణి, శ్రీనివాసులు, టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ రమ్యలను ఘనంగా సత్కరించారు. రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ రక్తదాతలకు ప్రశంసాపత్రాలను బహూకరించారు. రెడ్‌క్రాస్ బాధ్యులు కె.హరినారపరెడ్డి, రక్తకేంద్రం సిబ్బంది శిబిరాన్ని నిర్వహించారు.



రక్తదానం శిబిరంలో పాల్గొన్న ఎస్‌బిఐ ఉద్యోగులు



పాల్గొన్న కాకర్ల కార్యాలయ సిబ్బంది

వెంగమాంబ సేవలో కాకర్ల వెంకట్

ప్రజాశక్తి-ఉదయగిరి

శ్రీ వెంగమాంబ పేరంటాల సేవలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల వెంకట్ రుక్మిణి దంపతులు, ఎంఎల్ఎ కార్యాలయ పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య పద్మజ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలో పాల్గొన్నారు. ఆదివారం దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న వెంగమాంబ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 23 నుండి ప్రారంభమైన మొదటి రోజు పేరంటాల సేవలో వారు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆమె కృపకు పాత్రులయ్యారు. ముందుగా వ్యవస్థాపక ధర్మకర్త మండలి సభ్యులు పచ్చవ కరుణాకర్ దంపతులతో కొద్దిసేపు బ్రహ్మోత్సవాల గురించి 27వ తేదీ వరకు జరగనున్న కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబు, మాజీ జెడ్‌పిటిసి చీదర్ల మల్లికార్జున, ఎస్.నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ గురవయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బామా సుధాకరరెడ్డి మృతి

ప్రజాశక్తి-కావలి

కావలి బాల సుబ్రహ్మణ్యం ఆర్ట్స్, మ్యూజిక్, అకాడమీ (బామా) సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, ఆంధ్రా బ్యాంకు విశ్రాంత ఉద్యోగి లేబాకుల సుధాకర రెడ్డి (72) ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు హఠాత్తుగా గుండెపోటు రావడంతో కన్నుమూశారు. 1953 సంవత్సరంలో ఆయన ఆదినారాయణ రెడ్డి, నవనీతమ్మలకు అయన జన్మించారు. కావలి జవహర్ భారతి కళాశాలలో బి. కామ్. చదివి, కావలి పి.జి. కళాశాలలో ఎం.కామ్. చదివారు. ఆంధ్రా బ్యాంకులో ఉద్యోగంలో చేరారు. విద్యార్థి దశలో అయన ఎన్‌టిఆర్ అభిమాన సంఘం స్థాపించారు. రచనా వ్యాసం, పలు సినిమాలకు చక్కని సమీక్షలు రాసేవారు. కావలిలో సోషలిస్ట్ ఫోరమ్‌లో పనిచేశారు. కావలి ఫిల్మ్ సొసైటీ ఏర్పాటు చేశారు. దేశంలో పేరెన్నికగన్న సత్యాజిత్ రే, శాంతారామ్, మృణాల్ సేన్, శ్యామ్ బెనెగల్, పట్టాభి, గోపాలకృష్ణన్, అరవిందన్ లాంటి దిగ్గజాలు పలు భాషల్లో నిర్మించిన ఉత్తమ చిత్రాలను, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన చార్లీ చాప్లిన్, లాంటి మేటి దర్శకుల మేటి చిత్రాలను కావలిలోని సభ్యులందరూ చూసే అవకాశం కల్పించటం, వాటిపై పెద్ద ఎత్తున గోష్టులు నిర్వహించి, "పూణే ఫిల్మ్ ఆర్కైస్ట్" నుండి ప్రఖ్యాతి గాంచిన చిత్రాలను తెప్పించి, ప్రదర్శనలు ఏర్పాటు చేసి, మద్రాస్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ లెక్చరర్లను పిలిపించి సెమినార్లు జరిపించేవారు 2003-04లో బాలసుబ్రహ్మణ్యం ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ (బామా) సంస్థను స్థాపించి, "పాడుతా తీయగా" లాంటి కార్యక్రమాలు నిర్వహించేవారు. ఈ సంస్థను 20 సంవత్సరాల పాటు విజయవంతంగా నిర్వహించి, 2023 సంవత్సరంలో ఇక కార్యక్రమాలు నిర్వహించలేమని, సంస్థను రద్దు చేస్తున్నట్లు ఒక కార్యక్రమం నిర్వహించి, తెలిపారు. కాగా సుధాకరరెడ్డి గొప్పదాత, తన తల్లిదండ్రుల పేరుమీద ' నా ' ఫౌండేషన్ సంస్థను స్థాపించి, గ్రంథాలయాలకు లక్షలాది రూపాయల గ్రంథాలను అందజేసేవారు. 15మంది వృద్ధులను గుర్తించి, వారికీ తన సొంత నిధులనుండి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ప్రతి నెల పెన్షన్లు గత 4 సంవత్సరాలుగా అందజేస్తున్నారు. అయన మృతికి పలువురు పట్టణ ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేస్తున్నారు. అయన మృతి సాహితి ప్రియులందరికీ తీరని లోటన్నారు. కాగా ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు.



బామా సుధాకరరెడ్డి (ఫైల్)

లోక్‌అదాలత్ సేవలు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కావలి

29న జరిగే జాతీయ మెగా లోక్‌అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులకు లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి తెలియజేశారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్‌లో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో 29వ తేదీన శనివారం కావలిలో జరిగే మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్‌అదాలత్‌లో నిరుపేదలకు, ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాతీయ లోక్‌అదాలత్‌లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కోసం ఈ లోక్‌అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలిపారు.



మాట్లాడుతున్న ఎపిఒ దయాసాగర్

పారదర్శకంగా ఆడిట్

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో సోమవారం నుంచి గ్రామాలలో జరగబోయే ఉపాధి హామీ సోషల్ ఆడిట్ డిఆర్‌పిలు పారదర్శకంగా నిర్వహిస్తారని జాతీయ ఉపాధి హామీ ఎపిఒ దయాసాగర్ పేర్కొన్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలో ఆదివారం సోషల్ ఆడిట్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌పి నీలకంఠ మురన్ని మాట్లాడుతూ 2023-24 ఫీల్డ్ అసిస్టెంట్లు చేసిన ఉపాధి పనులపై డిఆర్‌పిలు ఉపాధి కూలీలు దగ్గరకు వెళ్లి వివరాలు సేకరించి గ్రామసభలు నిర్వహించి ఫీల్డ్ అసిస్టెంట్ పనితీరు గురించి వివరిస్తారన్నారు. కార్యక్రమంలో పిఆర్ ఎఇ, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేలు వితరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం తుఫాన్ నగర్‌కు చెందిన కేన్సర్ బాధితుడు ఎన్.వెంకట శేషయ్య వైద్య ఖర్చుల నిమిత్తం సంయుక్త సేవాసంస్థ సభ్యులందరూ కలిసి ఏర్పాటు చేసిన రూ.10వేలను ఆదివారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు ఎమ్‌విఎన్.ప్రసాదరావు, శానం.హరి స్వయంగా వారి ఇంటికే వెళ్లి వెంకట శేషయ్య సతీమణి అంకమ్మకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థసభ్యులు ఎంవిఎన్.ప్రసాదరావు, శానం.హరి మాట్లాడుతూ వెంకట శేషయ్య కొన్ని సంవత్సరాలుగా కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. నెల రోజుల క్రితం తీవ్ర అనారోగ్యం సోకడంతో రూ.3లక్షల అప్పు చేసి ఆపరేషన్ చేయించినా కూడా అతని ఆరోగ్యం నిలకడగా లేకపోవడం విచారకరం అని తెలిపారు. వెంకట శేషయ్య అమ్మాయి శివనాగేశ్వరిని సంయుక్త సేవాసంస్థ ద్వారా రెండు సంవత్సరాల నుండి కావలి అంబికా మెడికల్ అధినేత ఎమ్.నితిన్ కుమార్ – నిఖిల దంపతుల సహకారంతో చదివిస్తూ వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు బియ్యం అందజేస్తూ ఉన్నామని తెలిపారు. ప్రస్తుతం వెంకట శేషయ్య ఆరోగ్య పరిస్థితి ఇబ్బంది కరంగా ఉందని, దాతలు మరికొందరు ముందుకు వచ్చి వీరికి సహాయం చేసి ఆదుకోవాలని తెలిపారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా రూ.10వేలు అందజేసిన ఆ సంస్థ సభ్యులకు అంకమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో డాక్టర్ రామస్వామి సహకారంతో సంయుక్త సేవాసంస్థ ద్వారా సురేంద్ర తమకు ఇల్లు కూడా నిర్మించి ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం బాధల్లో ఉన్నామని, దాతలు ముందుకు వచ్చి తమను ఆదుకోవాలని తెలియజేశారు.

